వాయిస్ టుడే

హైదరాబాద్
బుధవారం 16 సెప్టెంబరు 2026

# సుల్తానాబాద్‌లో పాఠశాలలు, ఎస్ఐఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలన

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్-15 వాయిస్ టుడే: యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం ఎలిగేడు మండలం ర్యాకల్ దేవ్‌పల్లిలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను, సుల్తానాబాద్‌లో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల అదనపు తరగతి గదుల పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం సుల్తానాబాద్ ఐదవ వార్డులోని శ్రీ వాణి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.



### యంగ్ ఇండియా పాఠశాల పనులు వేగవంతం చేయాలి

ర్యాకల్ దేవ్‌పల్లిలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. నిర్ణీత కాలపరిమితికి అనుగుణంగా పనులు పూర్తి చేసేలా ముందస్తు ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన పనులను వేగవంతం చేయాలని, నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని అధికారులను ఆదేశించారు.

### అదనపు తరగతి గదులను రెండు నెలల్లో పూర్తి చేయాలి

సుల్తానాబాద్‌లో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేపడుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను రెండు నెలల వ్యవధిలో పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు సకాలంలో అందేలా పనులను వేగవంతం చేయాలని, నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

### ఎస్ఐఆర్ విచారణను మార్గదర్శకాల ప్రకారం నిర్వహించాలి

సుల్తానాబాద్ శ్రీ వాణి డిగ్రీ,పీజీ కళాశాలలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు. ఎస్ఐఆర్ విచారణను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. నోటీసులు అందుకున్న ఓటర్లు తమకు సంబంధించిన ఆధార పత్రాలను సమర్పించేలా చర్యలు తీసుకోవాలని, సమర్పించిన ప్రతి పత్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.

### ఓటర్ల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లకు సంబంధించిన సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. నోటీసులు అందుకున్న ఓటర్లకు అవసరమైన సమాచారం అందించి, సంబంధిత పత్రాలను పరిశీలించిన అనంతరం సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటర్ల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే సమయంలో పూర్తి ఖచ్చితత్వంతో నమోదు చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఈ పర్యటనలో టీజీఈడబ్ల్యూఐడీసీ ఈఈ అశోక్ కుమార్, తహసీల్దార్ లు యాకన్న, బషీరోద్దీన్, డిప్యూటీ ఈఈ బాబు రెడ్డి, మారుతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు..



## పోచెట్టిపల్లిలో శ్రీ గణేష్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

వాయిస్ టుడే ప్రతినిధి, వేములవాడ/రాజన్న సిరిసిల్ల జిల్లా : పోచెట్టిపల్లిలోని శ్రీ గణేష్ వెల్ఫేర్ అసోసియేషన్ (మున్నూరు కాపు యువత) నూతన కార్యవర్గాన్ని సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా గోపు రమేష్, ఉపాధ్యక్షుడిగా సుంక మధు, ప్రధాన కార్యదర్శిగా గోపు మధు, కోశాధికారిగా సాగర్ల నరేష్, కార్యదర్శిగా అయిల్ల శ్రీకాంత్ ఎన్నికయ్యారు. అలాగే సలహాదారులుగా సాగర్ల సతీశ్, గోపు విజయ్ కుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి, యువత ఐక్యతకు, సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణకు సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. తమపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంఘం సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.



## అదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కలిసిన తాజ మాజీ అడెల్లి టెంపుల్ చైర్మన్

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) సెప్టెంబర్ 15: ఆదిలాబాద్ జిల్లాలోని మావల మండలం మావల గ్రామం లో ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భోరంచ్ శ్రీకాంత్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అయిన తర్వాత మొదటిసారిగా తన నివాసం ఆదిలాబాద్ జిల్లా మావల మండలం మావల గ్రామంలో నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల అడెల్లి టెంపుల్ తాజా మాజీ చైర్మన్ సింగం భోజ గౌడ్ బోరంచ్ శ్రీకాంత్ రెడ్డి కి శాలువాతో సన్మానం చేసి అడెల్లి పోచమ్మ . ఫోటోను బహుకరించి కాలుషం అందజేసినరు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ మండల సోషల్ మీడియ కో ఆర్డినేటర్ సాక్ పెల్లి సురేందర్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గుర్రాల రాజు, సారంగాపూర్ మండల మాజీ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మచ్చర్ల రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.



## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు పటేల్

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)సెప్టెంబర్ 15: నిర్మల్ జిల్లా కుబీర్ మండలం చోండి గ్రామంలో అజాద్ యూత్ గణేష్ మండలి దగ్గర అన్నదాన కార్యక్రమనికి ముఖ్య ఆహ్వానితులుగా యూత్ సభ్యుల ఆహ్వానం మేరకు ప్రజా ట్రస్ట్ చైర్మన్ అక్కడికి వచ్చి గణేశునికి హారతి నిర్వహించిన మోహన్ రావు పటేల్అనంతరం చోండి గ్రామంలోని గణనాథుల దగ్గరికి వెళ్ళి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి హారతి ఇచ్చారు. అన్నదాన కార్యక్రమంలో ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్‌రావు పటేల్ పాల్గొన్నారు అనంతరం అన్నదానం స్వీకరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఆజాద్ గణేష్ యూత్ సభ్యులు, ఇతరత్రా యూత్ సభ్యులు స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా డీజేలకు నో ఎంట్రీ

**- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు**

**- సిఐ రంజిత్ రావు**

సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా సెప్టెంబర్-15 వాయిస్ టుడే: వినాయక నవరాత్రుల సందర్భంగా మండలంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా సుల్తానాబాద్ మండల పరిధిలోని డీజే నిర్వాహకులను ఆదివారం పోలీస్ స్టేషన్‌కు పిలిపించి, డీజే వినియోగంపై పలు సూచనలు చేశారు.డీజే నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల సూచనలు, చట్టపరమైన నిబంధనలు, శబ్ద కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటించాలని పోలీసులు స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా డీజేలను వినియోగించడం, నిర్ణీత సమయాలను అతిక్రమించడం, అధిక శబ్దంతో ప్రజలకు ఇబ్బందులు కలిగించడం వంటి చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వినాయక నవరాత్రుల కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని పోలీసులు సూచించారు. ఉత్సవాల సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు బాధ్యతగా వ్యవహరించాలని, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు ప్రజలు, ఉత్సవ కమిటీలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ సీఐ రంజిత్ రావు, ఎస్సై చంద్రకుమార్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## 52,500 విలువ గంజాయి పట్టివేత.. ఇద్దరు అరెస్టు..!

పెద్దపెల్లి జిల్లా: సెప్టెంబర్. 15 (వాయిస్ టుడే ) గోదావరిఖని: బస్టాండ్ అవుట్గేట్ వద్ద 1.050 కిలోల గంజాయి పట్టివేత -- ఇద్దరు నిందితుల అరెస్ట్

మంగళవారం రోజు మధ్యాహ్నం గోదావరిఖని బస్టాండ్ అవుట్గేట్ వద్ద గోదావరిఖని-× టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో, పోలీసులను గమనించి తప్పించుకునేందుకు ప్రయత్నించిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులో తనిఖీ చేయగా పిన్నోజి గోపి, వృత్తి కార్పెంటర్, మల్కాజిగిరి, సికింద్రాబాద్ నివాసి

2.మాచర్ల పవన్ కుమార్, తండ్రి శివశంకర్, కటికపరి, దీనదయాల్ నగర్, మల్కాజిగిరి, సికింద్రాబాద్ నివాసి.

నిందితుల వద్ద ఉన్న బ్యాగును తనిఖీ చేయగా, అందులో ఎండిన గంజాయి ఆకులు, పండ్లు కలిగిన ప్యాకెట్ లభించింది. నిందితులు మహారాష్ట్ర రాష్ట్రంలోని చంద్రపూర్ రైల్వే స్టేషన్ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తి వద్ద గంజాయిని కొనుగోలు చేసి, హైదరాబాద్లో విక్రయిస్తూ డబ్బులు సంపాదిస్తున్నట్లు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. నిందితులు గంజాయి కొనుగోలు చేసి, రైలు మార్గంలో మంచిర్యాలకు చేరుకుని, అక్కడి నుండి ఆటోలో గోదావరిఖనికి వచ్చినట్లు, పోలీసుల మొత్తం 1.050 కిలోల గంజాయిని, దాని విలువ సుమారు రూ.52,500/- గా ఉండగా, పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా గంజాయిని తరలించడానికి ఉపయోగించిన బ్యాగ్ గంజాయిని పంచుల సీజ్ చేసి, సీల్ చేసి, సంబంధిత పంచనామా ప్రకారం భద్రపరిచారు. ఈ ఘటనపై గోదావరిఖని-× టౌన్ పోలీస్ నిందితులను అరెస్ట్ చేసి, చేపట్టారు




## నిర్మల్‌లో విశ్వేశ్వరయ్య జయంతి వేడుకలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) సెప్టెంబర్ 15బీ నిర్మల్ జిల్లా కేంద్రంలోని విశ్వేశ్వరయ్య భవన్ యందు మంగళవారం సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశ్వేశ్వరయ్య 166 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాథోడ్ తుకారం జి గురునాథం రిటైర్డ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కామారపు జగదీశ్వర్ బోరా ఉమాశంకర్ ఇతర ఇంజనీర్లు పాల్గొన్నారు.

## నిర్మల్ పట్టణంలోని ఐఎంఏ ఉపాధ్యక్షులుగా డాక్టర్ వేణుగోపాలకృష్ణ

### డాక్టర్ వేణుగోపాలకృష్ణ ఈ భారత దేశంలో ఉన్న ప్రజలకు ఆయన సేవలు అంకితం



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) సెప్టెంబర్ 15: నిర్మల్ జిల్లా పట్టణంలోని ఆదేవేఐ జరిగిన ఎన్నికలలో డాక్టర్ వేణుగోపాలకృష్ణను నిర్మల్ జిల్లా ఐఎంఏ ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇదివరకే ఆదిలాబాద్ వైద్యాధికారిగా ఉట్నూర్ ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రుల సూపరిండెంట్ గా డాక్టర్ వేణుగోపాలకృష్ణ ఉన్నత సేవలు అందించి ఉత్తమ వైద్యుడిగా పలు జాతీయ రాష్ట్ర జిల్లాస్థాయి అవార్డులు ప్రశంసలు పొందారు. ఉత్తమ కళాకారునిగా నటుడిగా నంది పురస్కారాలు సైతం లభించాయి. డాక్టర్ వేణుగోపాలకృష్ణ ఖానాపూర్ డాక్టర్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఉంటూ ఇప్పుడు నిర్మల్ ఐఎంఏ ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోవడం వలన పలువురు డాక్టర్లు అలిగే ఆయన ద్వారా సేవలందించుకుంటున్న పేషెంట్లు మరియు వారి యొక్క కుటుంబ సభ్యులు ప్రశంసించారు




## లైసెన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ భీమా ఆధ్వర్యంలో మట్టి వినాయకల పంపిణీ

మక్తల్ సెప్టెంబర్15 వాయిస్ టుడే ప్రతినిధి: లయన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ బీమా నేడు లైన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ భీమా సభ్యుల సహకారంతో అధ్యక్షుడు లయన్ టి నాగరాజు అధ్యక్షతన శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో పర్యావరణాన్ని పరిరక్షిస్తే అది మన ఆరోగ్యాన్ని ఎలా కాపాడుతుందో అనే అంశంపై అవగాహన కల్పిస్తూ మట్టి వినాయక ప్రతిమలను పూజించండి కాలుష్య రహిత సమాజాన్ని ఏర్పాటు చేసుకుందామని తెలియజేస్తూ మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి ఎస్ రమేష్ రావు ,కోశాధికారి బి .అంబాదాసు రావు, డిస్టిక్ క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ డాక్టర్ శ్రీరామ్ లయన్ సభ్యులు, అనుగొండ శ్రీనివాస్, జైపాల్ రెడ్డి, కొండా విజయ్ కుమార్, ఆడం శ్రీనివాస్ , కర్నే స్వామి, డాక్టర్ మణికంఠ గౌడ్, అంజిరెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి,అంజన్ ప్రసాద్ పాల్గొన్నారు.

## న్యాల్కల్ మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి పటేల్

జహిరాబాద్ వాయిస్ టుడే సెప్టెంబర్ 15 : న్యాల్కల్ మండల ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి పటేల్ వినాయక చవితి పండుగ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తొలిపూజలందుకునే ఆదిదేవుడు శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి సౌభాగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. విఘ్ననాయకుడి కృపతో విద్యార్థులకు విద్య, విజ్ఞానాలు లభించి, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరారు. అలాగే గణనాథుడి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా, సస్యశ్యామలంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థించారు. మండల వ్యాప్తంగా నిర్వహించే వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో, ఐక్యతతో జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**